SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 845 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 05-07-2026

జగన్ చెబుతున్న 'మావిగన్'...
## తూటా లేని గన్



❇మావిగన్ అనే గన్ పేలదంటూ దినకర్ సెటైర్లు

❇అయోమయం జగన్నాధం అనేలా జగన్ తీరు ఉందని ఎద్దేవా

❇సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి సర్కార్ ముందుకు సాగుతోందని వ్యాఖ్య

వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ నేత, ఇరవై సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాజధాని అంశంపై జగన్‌కు కనీస అవగాహన లేదని విమర్శించారు. 'మావిగన్' అనేది తూటా లేని గన్ అని... మిగతా 2లో

జగన్ హయాంలోనే అన్నీ జరిగితే..
## చంద్రబాబు క్రెడిట్ చోరీ ఏంటి?"



⌘కడప స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు జగన్ హయాంలోనే అన్నీ జరిగాయన్న అవినాశ్

⌘2022లోనే 1100 ఎకరాల భూసేకరణ జరిగిందని వెల్లడి

⌘జగన్‌ను దూషించడానికే కడప సభ పెట్టినట్టుందన్న అవినాశ్

"కడప స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించి భూసేకరణ, పర్యావరణ అనుమతులు, జీవోల జారీ అంతా జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జరిగితే... ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆ క్రెడిట్ నాదే అని చెప్పుకోవడం హాస్యాస్పదం" అని వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శించారు. శనివారం కడపలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా 2లో

ఆదర్శ గ్రామంగా నలగంపల్లె.. కుప్పం అంతటా
# 'నెట్ జీరో' మోడల్

**కుప్పంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన**

**పరిశ్రమల్లో మంచి ఉద్యోగాలు పొందాలంటే నైపుణ్య శిక్షణ కీలకం.**

**'నెట్ జీరో' విధానాన్ని పాటిస్తున్న నలగంపల్లె గ్రామంలో పర్యటన**

★సౌర విద్యుత్ వినియోగంతో నెలకు రూ.400 ఆదా చేసుకుంటున్న గ్రామస్థులు

★ఈ విధానాన్ని కుప్పం అంతటా అమలు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం

★సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించాలని, ఈవీలను చేర్చాలని సూచన

★గతంలో ఎన్టీఆర్ హయాంలో ఆర్టీసీ బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు... మళ్లీ ఇప్పుడు మోడల్ బస్ స్టేషన్, డిపోకు శ్రీకారం చుట్టాం.

★సోలార్ విద్యుత్ వినియోగించుకునేలా ఆర్టీసీ బస్ డిపోలో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నాం.

★స్వర్ణ కుప్పం లక్ష్యాన్ని సాధించడానికి మార్గం సుగమం అయ్యేలా పరిశ్రమలు తెస్తున్నాం.

★ఉద్యోగాల కోసం కుప్పానికి రావాలే తప్ప.. కుప్పం నుంచి వలసలు ఉండకూడదనే లక్ష్యంతో పని చేస్తున్నాం.

★నిన్న ఒక్కరోజులోనే 30 ప్రాజెక్టులు, రూ.9,322 కోట్ల పెట్టుబడులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ఎంఓయూలు చేసుకున్నాం.

★ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 80 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుంది. కుప్పం అభివృద్ధికి ఇవి దోహద పడతాయి.




జొన్నగిరిలో గోల్డ్ ఫీల్డ్స్ ప్రారంభించాం.కుప్పంలో కూడా బంగారు గనులు ఉన్నాయని చెబుతున్నారు. వాటిని అందుబాటులోకి తెచ్చేలా కార్యాచరణ చేపడతాం గత ప్రభుత్వం ప్రజల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించింది. వివాదాల్లో ఉన్న భూములను పరిష్కరిస్తున్నాం. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు మిగతా 2లో

## 'మేము మంచివాళ్ళం కాబట్టే ఇరాన్‌కు వారం రోజుల విరామం ఇచ్చాం'

●ఇరాన్ మాజీ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జరుగుతున్నాయి.



ఇరాన్ మాజీ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జరుగుతున్నాయి. మిగతా 2లో

## అమెరికా కథనాలన్నీ అవాస్తవం: ఇజ్రాయెల్

●ఇరాన్ అగ్రనేతలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుందంటూ ఇటీవల న్యూయార్క్ టైమ్స్ కథనం


●అమెరికా ఉప్పందించడంతో ఇరాన్ అప్రమత్తమైందని వెల్లడి



శాంతి చర్చల్లో పాల్గొన్న ఇరాన్ కీలక నేతలను తాము హత్య చేయాలనుకున్నట్లు అమెరికా మీడియా ప్రచురించిన కథనాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఆ వార్త పూర్తిగా మిగతా 2లో

## బలూచిస్థాన్‌లో ఘోర ప్రమాదం.. 40 మంది దుర్మరణం

●పాకిస్థాన్ దక్షిణ పశ్చిమ రాష్ట్రం బలూచిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.



పాకిస్థాన్ దక్షిణ పశ్చిమ రాష్ట్రం బలూచిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు లోయలో పడిపోవడంతో 40 మంది మృతి చెందారు. మరో 8 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.ఉదయం క్వెట్టా నుంచి దేశ రాజధాని మిగతా 2లో

మీరు కట్టే ఆఫీసులకే రూ.50వేల కోట్లు అయితే..
# రైతులకు ఏం ఇస్తారు?

**అమరావతికి వెళ్తాం.. తగ్గేది లేదు.. భయపడేది లేదు**

●అమరావతిని అప్పుల కుప్పగా తయారు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు.

●భూములు ఇచ్చిన రైతులను చంద్రబాబు తీరని మోసం చేశారని అన్నారు. మీరు కట్టే ఆఫీసులకే రూ.50వేల కోట్లు అయితే.. రైతులకు ఏం ఇస్తారు? అంటూ ప్రశ్నించారు.



అమరావతిని అప్పుల కుప్పగా తయారు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. భూములు ఇచ్చిన రైతులను చంద్రబాబు తీరని మోసం చేశారని అన్నారు. మీరు కట్టే ఆఫీసులకే రూ.50వేల కోట్లు అయితే.. మిగతా 2లో

## భారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గేది లేదు



ఆ సంక్షోభంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

రాజస్థాన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు.

దేశ ఇంధన, పెట్రోకెమికల్ రంగంలో ఒక మైలురాయిని అధిగమిస్తూ.. బాలోత్రా జిల్లా పచ్‌పద్ర వద్ద ఏర్పాటు చేసిన మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోదీ ప్రారంభించారు. మిగతా 2లో

నిజమైన ప్రేమ కొండలను కదిలించడమే కాదు...
# ఎస్కలేటర్లను కూడా నిర్మిస్తుంది

**నారా లోకేష్‌కు దక్షిణ కొరియా ఆహ్వానం - వారం టూర్ !**

●భార్య మెట్లు ఎక్కలేకపోతోందని ఇంట్లోనే ఎస్కలేటర్ నిర్మించిన భర్త

●తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సత్తి శివ నారాయణ రెడ్డి వినూత్న ఆవిష్కరణ


●దక్షిణ కొరియా ప్రభుత్వ అధికారిక ఆహ్వానం మేరకు ఆయన జులై 5 నుంచి వారం రోజుల పాటు ఆ దేశంలో పర్యటించనున్నారు.

●ఇటీవల ఢిల్లీలో దక్షిణ కొరియా రాయబారి లీ సియోంగ్-హోతో జరిగిన ప్రాథమిక చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన ఖరారైంది.



ఆంధ్రప్రదేశ్‌కు భారీగా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరో కీలక విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు.దక్షిణ కొరియా ప్రభుత్వ అధికారిక ఆహ్వానం మేరకు ఆయన జులై 5 నుంచి వారం రోజుల పాటు ఆ దేశంలో పర్యటించనున్నారు. మిగతా 2లో

## కూటమి పాలనలో ఎన్నడూ లేనంత అభివృద్ధి, సంక్షేమం



❖పంచాయతీకి రూ.2 కోట్లు

❖వీబీ-జీ రామ్ జీ'తో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన

❖పెనుకొండలో రూ.6.45 కోట్లతో దేవాలయాల మరమ్మతులు, నిర్మాణాలు

❖రూ.8 కోట్ల టీటీడీ నిధులతో కల్యాణమండం, భజన మండళ్ల ఏర్పాటు మిగతా 2లో

➢అల్లూరి జయంతి.. వైఎస్ జగన్ నివాళి

➢వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ వెల్లడి

➢మా ప్రభుత్వ హయాంలోనే జేఎస్‌డబ్ల్యూను ప్రాజెక్ట్ డెవలపర్‌గా ఖరారు చేశాం

➢భూ కేటాయింపులు, పర్యావరణ అనుమతి సాధన, నీటి కేటాయింపులు, రోడ్ల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాం

➢అన్ని రకాల అనుమతులు వేగంగా ఇచ్చాం

➢దాంతో మా హయాంలో పరిశ్రమ పనులు అత్యంత వేగంగా ముందుకు సాగాయి

➢ఆ తర్వాత రెండేళ్లుగా ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచిపోవడం అత్యంత విచారకరం

రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి కడప
# ఉక్కు పరిశ్రమ మైలురాయి

**వంగవీటి రంగాకు వైఎస్ జగన్ నివాళి**

**రోశయ్యకు వైఎస్ జగన్ నివాళి**

**స్వామి వివేకానంద వర్ధంతి.. వైఎస్ జగన్ నివాళి**



వైఎస్సార్ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ (స్టీల్ ప్లాంట్) నిర్మాణ పనులు పునఃప్రారంభం కావడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్‌కు, ఆ సంస్థ బృందానికి ఆయన తన హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. రాయలసీమ పారిశ్రామికాభివృద్ధిలో ఇది ఒక చరిత్రాత్మక మైలురాయని.. స్థానిక యువతకు ఉపాధి, ఆర్థిక వృద్ధిని అందించే ఒక గొప్ప ఆశాకిరణం అంటూ శుక్రవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఉక్కుపరిశ్రమ పనులు ప్రారంభించిన ఫొటోను ఆ పోస్టుకు జత చేశారు. మిగతా 2లో

## తాడేపల్లి నుంచి ఎంత డబ్బు అందుతోంది?



⏩రావణ్ కు మద్దతుగా నిలిచిన ప్రకాశ్ రాజ్

⏩కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ వరుస ట్వీట్లు

⏩రావణ్ తో ఉన్న చీకటి సంబంధాలు ఏమిటో చెప్పాలని డిమాండ్

యూట్యూబర్ ప్రశ్న రావణ్ (జోసెఫ్) అరెస్టుల పర్వంపై నటుడు ప్రకాశ్ రాజ్ చేసిన విమర్శలకు ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఘాటుగా బదులిచ్చారు. మిగతా 2లో

## 'మేము మంచివాళ్ళం కాబట్టే ఇరాన్‌కు వారం రోజుల విరామం ఇచ్చాం'

అదే సమయంలో, అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ 250వ వార్షికోత్సవం సందర్భంగా మౌంట్ రష్‌మోర్ వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఇరాన్‌లో జరుగుతున్న అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలపై వ్యంగ్యంగా స్పందిస్తూ.. “మేము మంచివాళ్ళం” కాబట్టే అమెరికా ఇరాన్‌కు ఒక వారం రోజుల విరామం ఇచ్చామని ట్రంప్ అన్నారు.అమెరికా ఇరాన్‌ను ఘోరంగా ఓడించిందని, ఆ దేశం ఒప్పందం కుదుర్చుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందని ట్రంప్ అన్నారు. మేము మంచివారము కాబట్టి, అంత్యక్రియల కోసం వారికి ఒక వారం విరామం ఇచ్చామన్నారు.టెహ్రాన్‌లోని 'గ్రాండ్ మోసల్లా'లో ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు ప్రారంభమైన తర్వాత ట్రంప్ ఈ ప్రకటన చేశారు.శనివారం ఉదయం నల్లని దుస్తులు ధరించిన సంతాప వ్యక్తీకర్తలు టెహ్రాన్ నగరంలోని నిర్మానుష్య వీధుల గుండా ప్రయాణించి 'గ్రాండ్ మోసల్లా'కు చేరుకున్నారు. ఇరాన్ మాజీ అత్యున్నత నాయకుడు ఖమేనీ అంత్యక్రియల కోసం భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు అక్కడికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది ప్రజలు హాజరవుతారని అంచనా.ఫిబ్రవరి 28, 2026న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇరాన్ అత్యున్నత నాయకుడు ఖమేనీ మరణించడం గమనార్హం. ఇప్పుడు నాలుగు నెలల తర్వాత, ఆయన అంత్యక్రియల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆయన అంత్యక్రియల సందర్భంగా వారం రోజుల పాటు జాతీయ సంతాప దినాలు ప్రకటించారు. జూలై 9న ఖమేనీ భౌతికకాయాన్ని ఖననం చేయడంతో అంత్యక్రియల ప్రక్రియ ముగుస్తుంది.

## అమెరికా కథనాలన్నీ అవాస్తవం: ఇజ్రాయెల్

అవాస్తవమంటూ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం స్పష్టం చేసిందిన్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ, పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ గాలిబాఫ్‌లను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంది. ఈ విషయాన్ని ముందే పసిగట్టిన అమెరికా ఇజ్రాయెల్‌కు సమాచారం అందించింది. వీరిద్దరూ కాల్పుల విరమణ, శాంతి ఒప్పంద చర్చల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపింది.ఈ కథనంపై స్పందించిన నెతన్యాహు కార్యాలయం “ఇజ్రాయెల్, ఇరాన్ చర్చల ప్రతినిధులపై న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన తాజా కథనం పూర్తిగా కల్పితం. వాస్తవాలకు ఏమాత్రం దగ్గరగా లేదు” అని ఎక్స్ వేదికగా ప్రకటించింది.అమెరికా అధికారుల ఆందోళనలపై కథనం న్యూయార్క్ టైమ్స్ మరింత వివరించింది. ఏప్రిల్‌లో ప్రారంభమైన శాంతి చర్చల సమయంలో ఇరాన్ నేతలపై దాడి జరిగితే చర్చలు పూర్తిగా భగ్నమవుతాయని అమెరికా భావించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు హెచ్చరికలు పంపాలని నిర్ణయించినట్లు కథనంలో పేర్కొంది.ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో ఈ కథనం వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో ఇజ్రాయెల్ స్పందించాల్సి వచ్చింది

## బలూచిస్థాన్‌లో ఘోర ప్రమాదం.. 40 మంది దుర్మరణం

ఇస్లామాబాద్ వైపు వెళ్తున్న ఈ బస్సు షెరాని--జోబ్ హైవేపై దనసర్ ప్రాంతంలో అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో ఎంతమంది ఉన్నారన్నదానిపై స్పష్టత లేదు. రెస్క్యూ బృందాలు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి.బస్సు ఓవర్‌లోడ్ కారణంగానే ప్రమాదం జరిగిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. మార్గమధ్యంలో మరో బస్సు చెడిపోవడంతో అక్కడి ప్రయాణికులను కూడా ఈ బస్సులోకి ఎక్కించారని వెల్లడించారు. దీంతో ప్రయాణికుల సంఖ్య పెరగడం.. బస్సు అదుపు తప్పి ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. షెరాని డిప్యూటీ కమిషనర్ హజ్రత్ వాలి కకర్ మాట్లాడుతూ, గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలిస్తున్నామని, మృతదేహాలను వెలికితీసే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మెడికల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు 40 మృతదేహాలను వెలికితీశారు. గాయపడిన ఎనిమిది మందిని వెంటనే జోబ్ ట్రామా సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. నీటి ప్రవాహంలో కాకుండా బండ రాళ్ల మీద బస్సు పడడంతో.. ప్రమాద తీవ్రత ఎక్కువగా నమోదైందని చెబుతున్నారు. ప్రమాద స్థలంలో ఆరు అంబులెన్సులు, 12 మంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు, పది లైట్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. స్థానిక అధికారులతో పాటు సమీప ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంత రెస్క్యూ బృందాలు కూడా ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి.

## జగన్ చెబుతున్న 'మావిగన్'... తూటా లేని గన్

ఆ గన్ పేలదంటూ సెటైర్ వేశారు. “నిన్న మూడు రాజధానులు మా నినాదం అన్నారు. ఈరోజు మావిగన్ మా నినాదం అంటున్నారు. రేపు ఏం చెబుతారో తెలియదు. 'అయోమయం జగన్నాథం మా నినాదం' అనే విధంగా జగన్ తీరు ఉంది” అంటూ ఎద్దేవా చేశారు.ప్రధాని మోదీ సంకల్పం వికసిత్ భారత్, సీఎం చంద్రబాబు ధ్యేయం స్వర్ణాంధ్రప్రదేశ్ అని చెప్పిన లంకా దినకర్.. జగన్ సంకల్పం మాత్రం 'వినాశక ఏపీ' అని మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని... పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు, హార్టికల్చర్ హబ్ ద్వారా రాయలసీమ, మార్కాపురం తదితర ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జగన్ ఈ అభివృద్ధి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే 'మావిగన్' వంటి విషం కక్కుతున్నారని ఆరోపించారు.

## జగన్ హయాంలోనే అన్నీ జరిగితే.. చంద్రబాబు క్రెడిట్ చోరీ ఏంటి?"

ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పాత ప్రాజెక్టులపై 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతోందని మండిపడ్డారు.2019లోనే జేఎస్‌డబ్ల్యూ సంస్థను కడపలో స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు జగన్ ప్రభుత్వం ఒప్పించిందని అన్నారు. ఆ తర్వాత 2022లో ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన అధికారిక జీవోలను జారీ చేయడంతో పాటు, ఫేజ్-1 కింద 1100 ఎకరాల భూసేకరణను కూడా పూర్తి చేసిందన్నారు. 2023 ఫిబ్రవరిలో అప్పటి సీఎం జగన్ స్వయంగా ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారని తెలిపారు. పర్యావరణ అనుమతులు సహా అన్ని క్లియరెన్సులు తమ ప్రభుత్వమే తెచ్చిందని.. ఈ విషయాన్ని జేఎస్‌డబ్ల్యూ అధినేత సజ్జన్ జిందాల్ స్వయంగా ప్రకటించారని తెలిపారు. తాజాగా కడప సభలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ... ఆ సభ స్టీల్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం కాకుండా, కేవలం జగనన్ను దూషించడానికే పెట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు. అమరావతి రాజధానిపైనా అవినాశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతి అనేది రాష్ట్ర ప్రజలందరి రాజధాని కాదని, అది కేవలం ఒక వర్గానికి చెందిన రాజధానిగా మారిందని ఆరోపించారు. ఈ విషయాన్ని స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా గతంలో అంగీకరించారని అన్నారు. నాడు శివరామకృష్ణ కమిటీ ఇచ్చిన శాస్త్రీయ సూచనలను తుంగలో తొక్కిన చంద్రబాబు... ఇప్పుడు అమరావతి కోసం ఏకంగా రూ.2 లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృథాగా ఖర్చు చేయాలని చూస్తున్నారన్నారు.

## కూటమి పాలనలో ఎన్నడూ లేనంత అభివృద్ధి, సంక్షేమం

వీబీ-జీ రామ్ జీ పథకం ద్వారా ప్రతి పంచాయతీకి రూ.2 కోట్లు వెచ్చించనున్నామని, ఈ నిధులతో ఆయా పంచాయతీల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పెనుకొండ నియోజక వర్గంలో రూ.6.45 కోట్లతో దేవాలయాల మరమ్మతులు, నూతన దేవాలయాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రూ.8 కోట్లతో టీటీడీ నిధులతో పెనుకొండలో కల్యాణమండపం నిర్మాణంతో పాటు నియోజక వర్గంలో 12 భజన మందిర్లు, దేవాలయాలకు మైక్ సెట్లు, ఇతర సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో రూ.కోటీ 97 లక్షలతో శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నిర్మాణానికి శనివారం మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరం అదేవిధంగా గ్రామంలో రూ. 70 లక్షలతో పూర్తి చేసిన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, నియోజక వర్గంలో దేవాలయాల మరమ్మతులు, నూతన దేవాలయాల నిర్మాణానికి దేవాదాయ శాఖ, టీటీడీ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయనున్నారు.

## తాడేపల్లి నుంచి ఎంత డబ్బు అందుతోంది?

ఆంధ్రప్రదేశ్‌లో కావాలనే అశాంతిని, ఘర్షణ వాతావరణాన్ని రగిల్చేందుకు ఒక ముఠా ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. మీడియా ముఖంగా ప్రకాశ్ రాజ్, రావణ్‌లపై విరుచుకుపడిన మంత్రి... వారిద్దరినీ సమాజ విద్రోహ శక్తులుగా అభివర్ణించారు. అసలు ఈ వివాదాస్పద యూట్యూబర్‌తో ప్రకాశ్ రాజ్‌కు ఉన్న లింకేంటి సంబంధాలేంటో చెప్పాలని డిమాండ్ చేశారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎన్నో అక్రమాలు, అకృత్యాలు, హింసాకాండ జరిగినా, హిందూ దేవాలయాలపై దాడులు జరిగినా... అప్పుడు లేవని ప్రకాశ్ రాజ్ గొంతు ఇప్పుడు ఎందుకు లేస్తోందని మంత్రి కందుల దుర్గేశ్ నిలదీశారు. “నాడు మూగనోము నోచిన మీరు.. నేడు కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడానికి తాడేపల్లి ప్యాలెస్ నుంచి ప్రతి నెలా ఎంత డబ్బు అందుకుంటున్నారు?” అంటూ నేరుగా ప్రశ్నించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రజల్లో అశాంతిని రేకెత్తించి శాంతిభద్రతలను దెబ్బతీయడానికే ఇలాంటి శక్తులు కుట్రలు పన్నుతున్నాయని, వీటిని ప్రభుత్వం కఠినంగా అణచివేస్తుందని మంత్రి హెచ్చరించారు. నటుడు ప్రకాశ్‌రాజ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కందుల దుర్గేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించేలా కొందరు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రకాశ్‌రాజ్‌తో పాటు జోసఫ్ రావణ్‌పై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన మంత్రి దుర్గేశ్, ప్రకాశ్‌రాజ్, జోసఫ్ రావణ్ సంఘవిద్రోహ శక్తులుగా మారారని విమర్శించారు. ప్రకాశ్‌రాజ్‌కు జోసఫ్ రావణ్‌తో ఏమైనా సంబంధం ఉందా? అనే అనుమానాలు వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలపై ప్రకాశ్‌రాజ్ ఎందుకు స్పందించలేదని మంత్రి ప్రశ్నించారు. వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, హిందూ ఆలయాలపై దాడుల సమయంలో ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. అంతేకాకుండా, తాడేపల్లి ప్యాలెస్ నుంచి మీకు ప్రతి నెల ఎంత డబ్బు అందుతోందని ప్రకాశ్‌రాజ్‌ను ఉద్దేశించి మంత్రి దుర్గేశ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించి విధ్వంసకర వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి దుర్గేశ్ వ్యాఖ్యానించారు.

# ఆదర్శ గ్రామంగా నలగంపల్లె.. కుప్పం అంతటా 'నెట్ జీరో' మోడల్

భూములకు మోక్షం కల్పించాం.టీటీడీ నిధులతో రూ. 34 కోట్లతో కుప్పంలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తాం.కుప్పంపై గత ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందికుప్పానికి నీళ్లు తెచ్చామని సినిమా సెట్టింగులు పెట్టి డ్రామాలాడారు.కుప్పానికి వచ్చిన వాళ్లు కొత్త అనుభూతి చెందేలా ఎలిఫెంట్ సఫారీ, రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్ వంటి వాటిని అభివృద్ధి చేస్తున్నాం.కుప్పం అభివృద్ధికి సుర్బానా జురాంగ్, ఐఐటీ కాన్పూర్ వంటి వాటితో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం.ప్రజల విషయంలో నేను సౌమ్యుడినే.. కానీ సంఘ విద్రోహ శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తా.సీమ ఫ్యాక్షనిజంపై తీసే సినిమాలకు కాలం చెల్లింది.ఇప్పుడు సీమలో సీన్ మారింది.. మరో రెండేళ్లల్లో నా రాజకీయ జీవితం 50 ఏళ్లకు చేరుతుంది..రౌడీలు రాజకీయాల్లోకి వచ్చినందువల్లే వివేకా హత్య జరిగింది.. కోడి కత్తి డ్రామా వచ్చింది... వాటికి నన్ను బాధ్యుడ్ని చేశారు.రౌడీలు అధికారంలోకి వచ్చినందు వల్లే మాస్క్ అడిగిన డాక్టరును చనిపోయేలా చేశారు.. డ్రైవరును కారు డిక్కిలో పెట్టి డోర్ డెలివరి చేశారు.రాజధానిపై రోజుకో మాట మాట్లాడుతున్నారు... కేంద్రం చట్టం చేసిన తర్వాత రాజధానిని మార్చడం కుదరదు. కానీ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు.అమరావతిని మనం కోరుకుంటుంటే... వాటికన్ లాంటి మావిగన్ కావాలని గొడ్డలి పార్టీ అంటోంది.గొడ్డలి పార్టీ అని మనం అనడం కాదు.. తమది గొడ్డలి పార్టీనే అని వాళ్లూ ఒప్పుకుంటున్నారు.

సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటన కొనసాగించారు. ఈ పర్యటనలో భాగంగా, ఆయన నలగంపల్లె గ్రామాన్ని సందర్శించి, అక్కడి ప్రజలు అవలంబిస్తున్న వినూత్న 'నెట్ జీరో' విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. సౌర విద్యుత్ వినియోగం, వ్యర్థాల నిర్వహణ, నీటి పొదుపు వంటి పద్ధతులతో ఆదర్శంగా నిలుస్తున్న ఈ గ్రామంపై ఆయన ప్రశంసలు కురిపించారు.శనివారం ఉదయం నలగంపల్లె గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి, స్థానిక ప్రజలతో కలిసిపోయారు. ఓ గ్రామస్థుని ఇంటికి స్వయంగా వెళ్లి, వారు ఏర్పాటు చేసుకున్న రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను పరిశీలించారు. “ఎన్ని ప్యానెళ్లు పెట్టారు? ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఇంటి అవసరాలకు సరిపోతుందా?” అని ఆరా తీశారు. సౌర విద్యుత్‌తోనే ఇండక్షన్ స్టవ్‌లను వినియోగిస్తూ వంట చేసుకుంటున్నామని, దీనివల్ల గ్యాస్ సిలిండర్ ఖర్చుతో పాటు నెలకు సుమారు రూ.400 వరకు ఆదా చేసుకోగలుగుతున్నామని గ్రామస్థులు ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ లీకేజీ వంటి ప్రమాదాల భయం కూడా తప్పిందని వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నలగంపల్లె గ్రామస్థులు అనుసరిస్తున్న వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థ, కిచెన్ కంపోస్ట్ ద్వారా సేంద్రియ ఎరువుల తయారీ, టెర్రస్ గార్డెనింగ్ వంటి విధానాలను చంద్రబాబు అభినందించారు. నలగంపల్లె గ్రామంలో అనుసరిస్తున్న ఈ విధానాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకుంటామని ప్రకటించారు. ఈ 'నెట్ జీరో' విధానాన్ని కుప్పం నియోజకవర్గం వ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, ఈ విధానంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని కూడా చేర్చాలని, 'సర్క్యులర్ ఎకానమీ'ని ప్రోత్సహించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటికే ఇండక్షన్ స్టవ్‌లను వినియోగిస్తున్నామని చంద్రబాబు గుర్తుచేశారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోందని, ఈ నెట్ జీరో విధానం వారికి మరింత ప్రయోజనకరంగా ఉంటుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ద్వారా 7,489 మంది ఎస్సీ, ఎస్టీలు, 39,215 మంది బీసీలు, 7,381 మంది ఓసీలకు లబ్ధి చేకూరేలా తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.అడిడాస్ ఫుట్ వేర్ సంస్థ కోసం ఎన్నో రాష్ట్రాలు ప్రయత్నించాయి.. కానీ ఆ సంస్థ కుప్పానికే వచ్చింది.టూ సీటర్ ట్రైనీ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ పరిశ్రమ కూడా కుప్పానికి వచ్చింది. డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్, పౌల్ట్రీ పరిశ్రమలు వచ్చాయి.గతంలో కుప్పంలో ప్రారంభించిన మైక్రో ఇరిగేషన్ ఇప్పుడు దేశానికే ఆదర్శం. రాష్ట్రానికి మైక్రో ఇరిగేషన్ శ్రీరామ రక్ష.కుప్పంలో 10 లక్షల లీటర్ల పాలను సరఫరా చేసే లక్ష్యంతో డెయిరీలు వచ్చాయి.కుప్పంలో వాణిజ్య పంటలకు పెద్ద పీట వేయాలి.పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా ఉద్యాన పంటలతో సీమను అభివృద్ధి చేస్తాం. వచ్చే నెలలో మదనపల్లెలో పూర్వోదయ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తాంకుప్పానికి హంద్రీ-నీవా కాలువ ద్వారా నీళ్లు తెచ్చాం...110 చెరువులు నింపాం.బెంగళూరు కంటే మంచి వాతావరణం కుప్పంలో ఉంది.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం.అలాగే రూ. 552 కోట్లతో బీసీలు, ఓసీల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ అందిస్తాం.నెట్ జీరో విధానం ద్వారా తాజా కూరగాయలు మిద్దెల పైనే పెంచుకునే విధానాన్ని అవలంబించాలి.ఈ-సైకిళ్లనుు పెద్ద ఎత్తున వినియోగించటం ద్వారా కాలుష్య రహిత వాతావరణాన్ని తీసుకువద్దాం.కుప్పంలో పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని పక్కన పెట్టి.. సోలార్ విద్యుత్ వాడకం పైనే పూర్తిగా జీవనం సాగించాలి.కుప్పంలో లభించే బ్లూ గ్రానైట్ కు మార్కెట్టులో మంచి డిమాండ్ ఉంది... అందుకే హెరిటేజ్ గ్రానైట్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నాం.కుప్పం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.రాష్ట్రంలో తిరుమల తర్వాత ఎక్కువ గ్రీన్ కవర్ ఉన్న ప్రాంతం కుప్పమే. దీనిని కొనసాగిస్తూ పర్యావరణాన్ని కాపాడదాం.ఎల్ నినో వల్ల ఈ ఏడాది వర్షాలు పడడం లేదు. నదుల్లో నీళ్లు లేవు. రిజర్వాయర్లకు నీళ్లు రావడం కష్టమయ్యే పరిస్థితి కన్పిస్తోంది.కుప్పం ఏరియా ఆస్పత్రిలో సీటీ స్కాన్ సెంటర్ ఏర్పాటు చేశాం...డయాలసిస్ సెంటర్ ను విస్తరించాం.ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రపంచంలోని అత్యున్నత వైద్యారోగ్య పద్దతులు అన్నింటిని అందుబాటులోకి తెస్తాం కోట్ల పదాలను కూర్చి చెప్పినా.. తరగని మధుర జ్ఞాపకం ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం' అని సీఎం రేవంత్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నాడు మిడ్జిల్‌లో సాధారణ 'రేవంత్ రెడ్డి'గా మొదలైన తన రాజకీయ ప్రయాణం, నేడు తెలంగాణ ప్రజలందరి గుండెల్లో 'రేవంతన్న'గా నిలిచే వరకు సాగడం తన జీవితంలో ఒక ప్రత్యేక అధ్యాయమని ఆయన అభివర్ణించారు.ఈ ఇరవై ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్లు ఎదురయ్యాయని పరోక్షంగా ప్రస్తావించిన ఆయన.. ప్రతి సందర్భంలో, ప్రతి సంఘటనలో, ప్రతి సంఘర్షణలో ప్రజల కోసం తాను చేసిన ప్రతి పోరాటంలో తనతో నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనతో కలిసి నడిచిన ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు రాజకీయ కార్యకర్తలకు ఈ సందర్భంగా హృదయపూర్వక అభినం దనలు తెలియజేశారు.గత 20 ఏళ్లుగా చూపించిన అదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ముందుకు సాగుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి కడప ఉక్కు పరిశ్రమ మైలురాయి

అందులో ఏమన్నారంటే.. 'ఇలాంటి భారీ ప్రణాళికలు ఎన్నో ఏళ్ల నిబద్ధతతో కూడిన నిరంతర శ్రమ వల్ల మాత్రమే సాకారం అవుతాయి. మా ప్రభుత్వ హయాంలోనే జేఎస్‌డబ్ల్యూ సంస్థను ప్రాజెక్ట్ డెవలపర్‌గా ఖరారు చేసి, పరిశ్రమకు అవసరమైన కీలకమైన పునాదులన్నీ వేశాం. పర్యావరణ అనుమతుల సాధన, అవసరమైన నీటి కేటాయింపులు, భూమి కేటాయింపులతో పాటు రహదారి సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాలకు అవసరమైన స్థలాలను సమకూర్చి అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు, ఆమోదాలను వేగంగా ఇచ్చాం. ఈ బలమైన పునాదుల కారణంగానే మా ప్రభుత్వ హయాంలో పనులు అత్యంత వేగంగా ముందుకు సాగాయి. గడిచిన రెండేళ్ల కాలంలో ఈ కీలక ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచి పోవడం అత్యంత విచారకరం. దీనివల్ల రాయలసీమ ప్రజలు ఆశించిన పెట్టుబడులు మరింత ఆలస్యమయ్యాయి. ఎట్టకేలకు ఇప్పుడు పనులు పునఃప్రారంభం కావడం శుభ పరిణామం. ఇప్పటికే వైఎస్సార్ కడప జిల్లా ప్రజలు ఉక్కు పరిశ్రమ కోసం ఎంతో కాలంగా నిరీక్షిస్తున్నారు. ఇకపై ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈ ఉక్కు కర్మాగారాన్ని సత్వరమే పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. వైఎస్సార్ కడప నా సొంత జిల్లా కావడంతో నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంది. అక్కడి యువతకు స్థిరమైన ఉపాధి, పారిశ్రామిక ప్రగతి దక్కాలన్నదే నా నిరంతర ఆకాంక్ష. అభివృద్ధి అనేది రాజకీయ సరిహద్దులు, విభేదాలుకు అతీతంగా సాగాల్సిన ఒక నిరంతర ప్రక్రియ. ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా గత ప్రభుత్వాలు చేపట్టిన పనులను ముందుకు తీసుకెళ్తూ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉంది. జేఎస్‌డబ్ల్యూ సంస్థ ఈ ఉక్కు పరిశ్రమ పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి, వైఎస్సార్ కడప జిల్లాతో పాటు సమగ్ర రాయలసీమ ప్రాంతానికి పారిశ్రామిక విప్లవాన్ని, అందరికీ సమ్మిళిత అభివృద్ధిని అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా 79వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆయనకు నివాళులు అర్పించారు. తన 'ఎక్స్' ట్వీట్‌లో 'పేదలు, బలహీన వర్గాల పక్షాన నిలబడి, వారి అభ్యున్నతి కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగా గారు. ప్రజలతో మమేకమై, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ప్రజల గుండెల్లో నిలిచిన రంగా గారి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను'అని పేర్కొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. నిరాడంబరత, నిజాయితీ, ప్రజా జీవితంలో ఉన్నత విలువలకు ప్రతీకగా నిలిచిన నాయకుడు రోశయ్య అని కొనియాడారు. నాన్నగారు.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డితో కలిసి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను తెలుగు ప్రజలు ఎప్పటికీ మరువలేరని పేర్కొన్నారు. రోశయ్య జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నట్లు వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

నేడు స్వామి వివేకానంద వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. నివాళులు అర్పించారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'మీపై మీకు విశ్వాసం ఉంటేనే గొప్ప విజయాలకు పునాది పడుతుందన్న దార్శనికుడు స్వామి వివేకానంద. భారత యువతలో ఆత్మవిశ్వాసం. సేవా దృక్పథం, దేశభక్తిని నింపిన మహనీయుడు స్వామి వివేకానంద. ప్రతీ యువకుడు తన సామర్థ్యాన్ని విశ్వసిస్తూ.. జ్ఞానాన్ని ఆయుధంగా, సేవను ధ్యేయంగా.. దేశాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలని.. ఆయన ఇచ్చిన సందేశం నేటికీ స్ఫూర్తిదాయకం. నేడు స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను' అని పోస్టు చేశారు.నేడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. నివాళులు అర్పించారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'అల్లూరి.. ఈ పేరే ఒక స్ఫూర్తి.. ధైర్యసాహసాలకు ప్రతీక. దేశ స్వాతంత్ర్యం కోసం, గిరిజనుల హక్కుల కోసం బ్రిటీష్ పాలకుల తూటాలకు ఎదురొడ్డి పోరాటం సాగించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు. ఆయన తెగువ, పోరాట స్ఫూర్తి, అఖండ దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి నిస్తూనే ఉన్నాయి. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను' అని పోస్టు పెట్టారు. వందలాది వ్యాపారాలు సజావుగా సాగుతాయి. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొత్తం వ్యవస్థ కుప్పకూలి ోయిందన్నారు. మీరందరూ ఇంతకుముందు ఎంత ఉత్సాహంగా ఉండేవారు.

# మీరు కట్టే ఆఫీసులకే రూ.50వేల కోట్లు అయితే.. రైతులకు ఏం ఇస్తారు?

రైతులకు ఏం ఇస్తారు? అంటూ ప్రశ్నించారు. అలాగే, రెండేళ్ల పాలనలో కులాల పేరుతో రెచ్చగొట్టడం తప్ప ఏం చేశారు?. యూట్యూబర్ రావణ్‌ను అరెస్ట్ చేసి వేధిస్తున్నారు అంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి పేర్ని నాని తాడిపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'రాజధాని ఎప్పుడు పూర్తి అవుతుందని అడిగితే సమాధానం చెప్పడం లేదు. అప్పు ఎంత అవుతుందో అన్న దానికి సమాధానం చెప్పరు. అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దూషిస్తున్నారు. మంత్రులు తిట్లు, శాపనార్థాలు పెట్టడమే పనిగా పెట్టుకున్నారు. రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టి రూ.50వేల కోట్లు అప్పులు తెచ్చారు. మీరు కట్టే ఆఫీసులకే రూ.50వేల కోట్లు అయితే.. రైతులకు ఏం ఇస్తారు?. వైఎస్ జగన్ ప్రశ్నకు ఒక్కరూ సమాధానం చెప్పరు. మంత్రులు తమ శాఖ పనితీరు గురించి ఒక్కరూ మాట్లాడరు. ఆసుపత్రిలో సౌకర్యాలు లేవంటే మాట్లాడరు. రోగులు ఇబ్బందులు పడుతుంటే మాట్లాడరు. వైఎస్ జగన్‌ను తిట్టేందుకు మాత్రం మంత్రులు పరిగెత్తుకుంటూ వస్తారు.మావిగన్ అంటే కూటమి నేతలు భయపడుతున్నారు. అమరావతి నిర్మాణానికి ఎన్ని ఏళ్లు పడుతుంది. సింగపూర్ మించి రాజధాని నిర్మాణం చేస్తామని అన్నారు. చివరకు అమరావతిని ఓ మున్సిపాలిటీగా చేస్తున్నారు. అమరావతి పేరుతో అంతులేని అవినీతి, మోయలేని అప్పులు చేస్తున్నారు. అమరావతి దోపిడీ ప్రజలకు కళ్లకు కట్టినట్టుగా కనబడుతోంది. రైతుల జీవితాలతో చంద్రబాబు ఆటలాడుతున్నారు. రాజధానిలో పేదలకు జగన్ ఇచ్చిన 50వేల ఇళ్ల పట్టాలు రద్దు చేశారు. ఇళ్ల పట్టాలు రద్దు చేశాక అమరావతిలో ఎవరు ఉంటారు?? జనం లేని రాజధాని ఎందుకు?. అమరావతిలో స్టార్ హోటల్స్ కట్టి ఏం చేస్తారు??అమరావతి రైతులను కలిసేందుకు వెళ్తే దాడులు చేస్తారు. కూటమి నేతలు నీచపు రాజకీయాలు చేస్తున్నారు. రైతుల కష్టాలు చూసేందుకు మళ్లీ రైతుల వద్దకు వెళ్తాం. అమరావతికి వెళ్తాం.. తగ్గేది లేదు.. భయపడేది లేదు. పోలీసుల సహకారంతో దాడులు చేస్తున్నారు. మావిగన్ అనే పేరు చెబితే చంద్రబాబు అల్లాడిపోతున్నారు. అమరావతిలో అవినీతి జరగడం లేదని నిరూపించండి. మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పండి. అమరావతి ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పే సాహసం ఉందా?. లంచం ఇస్తే కానీ, ఈ ప్రభుత్వంలో ఏ పని అవదు. ఎప్పుడూ కులాల పేరుతో రెచ్చగొట్టడం తప్ప ఏం చేశారు?. ఈ రెండేళ్ల కాలంలో దళితులకు ఏం చేశారు?. యూట్యూబర్ రావణ్‌ను అరెస్ట్ చేసి వేధిస్తున్నారు. జనసేన రౌడీలు పోలీసు స్టేషన్ గోడ దూకి దాడి చేసేందుకు వెళ్తున్నారు. పీఎస్ గోడలు దూకిన వారిపై కేసులు నమోదు చేశారా?. ప్రశ్నించే సోషల్ మీడియా మీద దాడులు చేస్తున్నారు. రావణ్ విషయంలో పోలీసులు చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. సాయికృష్ణ మృతదేహం పోలీసు స్టేషన్ టెర్రస్‌పై కాల్చి బూడిద చేశారా?. స్టేషన్‌లో ఉన్న సీసీ ఫుటేజీ ఎందుకు బయటపెట్టరు?' అంటూ మండిపడ్డారు.రాజధానిలో ఇళ్లు కట్టుకున్న చంద్రబాబు, మంత్రి నారాయణ వివరాలను ఎందుకు బ్లాక్ చేశారు?. చెప్పే దమ్ము, ధైర్యం మంత్రులకు ఉందా?. కాపులకు కూటమి ప్రభుత్వం మీద విసుగెత్తింది.

# నిజమైన ప్రేమ కొండలను కదిలించడమే కాదు... ఎస్కలేటర్లను కూడా నిర్మిస్తుంది

జులై 5 నుంచి 11వ తేదీ వరకు సాగే ఈ 7 రోజుల హై-ప్రొఫైల్ పర్యటనలో భాగంగా కొరియా రాజధాని సియోల్ వేదికగా ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు, ఆటోమొబైల్ , సెమీకండక్టర్ రంగాల ప్రతినిధులతో లోకేశ్ వరుసగా భేటీ కానున్నారు. ఇటీవల ఢిల్లీలో దక్షిణ కొరియా రాయబారి లీ సియోంగ్-హోతో జరిగిన ప్రాథమిక చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన ఖరారైంది.మంత్రి లోకేశ్ దక్షిణ కొరియా పర్యటన షెడ్యూల్ అత్యంత బిజీగా, పక్కా రోడ్‌మ్యాప్‌తో డిజైన్ చేశారు. . జులై 5న సియోల్ చేరుకోనున్న ఆయన, తొలిరోజు క్కడ నివసిస్తున్న భారతీయ డయాస్పోరా, తెలుగు వారితో ఏర్పాటు చేసే ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం జులై 6న కొరియాకు చెందిన టాప్ టెక్ స్టార్టప్స్ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ఏపీలోని అనుకూల వాతావరణాన్ని వివరిస్తారు. అదే రోజు హ్యోసంగ్ భారీ పరిశ్రమల సంఘం ప్రెసిడెంట్ టకేషి యొకోటా, సియోల్ సెమీకండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ టేహ్యూంగ్ లీతో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక చర్చలు జరుపుతారు.ఈ టూర్ లో అత్యంత కీలకమైన ఘట్టం జులై 7, 8 తేదీల్లో జరగనుంది. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్జీ ప్రధాన కార్యాలయం ఎల్జీ టవర్స్‌లో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్ యున్ జు కోహ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు సమావేశంలో పాల్గొని, ఎల్జీ అనుబంధ సంస్థల గ్లోబల్ టీమ్స్‌తో ఏపీలో ప్లాంట్ల ఏర్పాటుపై చర్చిస్తారు. జులై 8, 9 తేదీల్లో కొరియన్ మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు, కొరియా దేశ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఉ ఇన్వెస్ట్‌మెంట్స్ విభాగాల డిప్యూటీ మంత్రులతో ద్వైపాక్షిక పారిశ్రామిక సంబంధాలపై లోకేశ్ భేటీ అవుతారు.పర్యటన ముగింపు రోజైన జులై 10న కొరియా ఆటో ఇండస్ట్రీ కోఆపరేషన్ ఏజెన్సీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం లోకేశ్ సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షో నిర్వహించనున్నారు. విశాఖపట్నంలో రాబోయే రోజుల్లో జరగనున్న ప్రతిష్టాత్మక సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ను విజయవంతం చేయడమే లక్ష్యంగా కొరియా కంపెనీలను ఆహ్వానిస్తూ ఈ రోడ్ షో సాగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రా మిక వేగాన్ని పెంచిన తరుణంలో.. ఎలక్ట్రానిక్స్, ఈవీ వాహనాలు, సెమీకండక్టర్ రంగాల్లో దక్షిణ కొరియా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వందల కోట్ల మేర భారీ ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని పరిశ్రమల శాఖ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.భార్యపై ప్రేమతో ఓ భర్త చేసిన వినూత్న ఆవిష్కరణపై ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. నిజమైన ప్రేమ కొండలను కదిలించడమే కాదు, కొన్నిసార్లు ఎస్కలేటర్లను కూడా నిర్మిస్తుందని ఆయన కొనియాడారు. ఈ మేరకు తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఓ వ్యక్తి ప్రత్యేకతను వివరిస్తూ లోకేశ్ శనివారం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ చేశారు.

# భారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గేది లేదు

ఆ సంక్షోభంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

రాజస్థాన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. దేశ ఇంధన, పెట్రోకెమికల్ రంగంలో ఒక మైలురాయిని అధిగమిస్తూ.. బాలోత్రా జిల్లా పచ్‌పద్ర వద్ద ఏర్పాటు చేసిన మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోదీ ప్రారంభించారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్త భాగస్వామ్యంతో సుమారు రూ. 79,450 కోట్లకు పైగా పెట్టుబడితో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేశారు.సుమారు రూ. 1.06 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను దేశానికి అంకితం చేయడంతో పాటు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అంతకుముందు రాజస్థాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. జోధ్‌పూర్ విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. సవాలు ఎంత పెద్దదైనా.. ఊహించనిదైనా సరే.. భారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన సంక్షోభం గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ విధానాలతో పాటు బలమైన ద్వైపాక్షిక సంబంధాలు కారణంగా సంక్షోభం నుంచి భారత్ తక్కువ భారంతో బయటపడిందని చెప్పుకొచ్చారు. చిన్న చిన్న ఇబ్బందులు తప్ప.. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇంధన సరఫరాలో పెద్దగా సవాళ్లు ఎదురు కాలేదన్న మోదీ.. ప్రజలపై ఎటువంటి అదనపు భారం పడకుండా చూశామన్నారు. జోధ్‌పూర్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ ప్రారంభం దేశ అభివృద్ధి ప్రయాణంలో మరో ముఖ్యమైన అడుగు అని.. ఇది మార్వార్ ప్రాంతంలో పర్యాటకం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలకు పెద్ద పీట వేస్తుందని ప్రధాని అన్నారు.ప్రస్థానాన్ని ప్రారంభించా లనుకున్న మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవితకు కేంద్ర ఎన్నికల సంఘం ఊహించని బిగ్ షాక్ ఇచ్చింది. 'తెలంగాణ రక్షణ సేన **(TRS)**' పేరుతో పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఆమె చేసుకున్న దరఖాస్తుపై ఏకంగా వెయ్యికి పైగా అభ్యంత రాలు వచ్చాయని సీఈసీ వెల్లడించింది. పార్టీ పేరు మార్చాల్సిందేనంటూ ఆదేశాలు జారీ చేసింది. పార్టీ నమోదు ప్రక్రియ ముందుకు సాగాలంటే 15 రోజుల్లోగా మరో మూడు ప్రత్యామ్నాయ పేర్లను తమకు సమర్పించాలని స్పష్టం చేస్తూ కవితకు అధికారికంగా లేఖ రాసింది. నిర్ణీత గడువులోగా కొత్త పేర్లు పంపకపోతే, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే పార్టీ రిజిస్ట్రేషన్ దరఖాస్తును క్లోజ్ చేస్తామని సీఈసీ ఆ లేఖలో కఠినంగా హెచ్చరించింది.ఈసీ పంపిన లేఖపై కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. ఈసీ కోరినట్లుగా ప్రత్యామ్నాయంగా కొత్త పేర్లను పంపే ప్రసక్తే లేదని ఆమె తేల్చిచెప్పారు. 'తెలంగాణ రక్షణ సేన' పేరుపైనే తాము ముందుకు వెళ్తామని, అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘంపై కోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేయడానికైనా సిద్ధమని కవిత స్పష్టం చేశారు. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరిలో కవిత తన కొత్త పార్టీ కోసం 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ జాగృతి', 'తెలంగాణ రక్షణ సేన', 'తెలంగాణ రాష్ట్ర జాగృతి', 'తెలంగాణ ప్రజా శక్తి' అనే ఐదు పేర్లను ఈసీకి ప్రతిపాదించారు.

# డోన్ లో భద్రతకు ఆధునిక భరోసా

**118 అత్యాధునిక సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల ఎస్పీ సునీల్ షెరాన్**









డోన్ టౌన్, జూలై 04,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేసే దిశగా అత్యాధునిక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి,ఎస్పీ సునీల్ షెరన్ లు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పోలీసు శాఖ పనితీరు మరింత సమర్థవంతంగా మారడంతో పాటు,అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు,రహదారులు,కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 118 సీసీ కెమెరాల ద్వారా 24 గంటల పాటు నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ వ్యవస్థతో నేరాల నియంత్రణ,ట్రాఫిక్ పర్యవేక్షణ, ప్రజల భద్రత,ఆస్తుల రక్షణ మరింత పటిష్ఠమవుతాయని, నేరస్థులను వేగంగా గుర్తించి చర్యలు తీసుకునేందుకు సాంకేతిక నిఘా దోహదపడుతుందని వివరించారు. పోలీసు శాఖ ఆధునికీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు .పోలీసు,ప్రజల సమన్వయం మరింత బలోపేతమైతే సురక్షితమైన, శాంతియుత సమాజ నిర్మాణం సాధ్యమవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డిఎస్పి పి.శ్రీనివాసులు,సిఐలు ఇంతియాజ్ భాష, రాకేష్,ప్రవీణ్ కుమార్, ఎస్సైలు శరత్ కుమార్ రెడ్డి,మమత, ప్యాపిలి బేతంచెర్ల మండలాల సిఐలు,ఎస్సైలుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తా



పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తా

కర్నూలు జిల్లా ఇన్‌చార్జి సయ్యద్ షోయబ్ ఖాద్రి

ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ కర్నూలు జిల్లా ఇన్‌చార్జిగా సయ్యద్ షోయబ్ ఖాద్రి నియామకం

కర్నూలు ప్రతినిధి, జూలై 04, (సీమకిరణం న్యూస్) : ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ **(IUML)** పార్టీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జిగా సయ్యద్ షోయబ్ ఖాద్రిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది బషీర్ అహ్మద్ నియమించినట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాజావలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ షోయబ్ ఖాద్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి, సభ్యత్వ విస్తరణకు, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ షోయబ్ ఖాద్రి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# వర్షాలు కురిసి రైతన్న సుభిక్షంగా ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



వెల్దుర్తి, జూలై 4 (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం మదారుపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వర్షాలు సమృద్ధిగా కురిసి అన్నదాతలు, రైతు కూలీలు సుఖసంతోషాలతో జీవించాలని, దేశం సుభిక్షంగా ఉండాలని కోరుతూ వెంకటేశ్వర స్వామి భక్తులు, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, లక్ష పుష్పాలతో అర్చన చేశారు. అనంతరం తులసి మాలలతో స్వామివారిని సుందరంగా అలంకరించి, చతుర్లక్ష గోవింద నామ జప సంకీర్తన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ప్రతినిధి హరి సింహ నాయుడు మాట్లాడుతూ, రాయలసీమలో రైతులు పూర్తిగా వర్షాధార సాగుపైనే ధారపడుతున్నారని, వర్షాభావం కారణంగా ఇప్పటికే వేసిన పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితుల నుంచి రైతులు బయటపడాలని, శ్రీ పద్మావతి అమ్మవారు, అలిమేలు మంగమ్మ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని, రైతులకు ప్రతి నెల రూ.5,000 పింఛన్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదారుపురం గ్రామ పెద్దలు, శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ సభ్యులు హరి సింహ నాయుడు, వైద్యం రామనాయుడు, వెంకట్ నాయుడు, వెంకట్రామిరెడ్డి, రామచంద్ర, నార్లపురం రంగన్న, ఆటో రామకృష్ణ, ఈశ్వరయ్య, మహేష్, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం 101 బిందెలతో ప్రత్యేక అభిషేకాలు లక్ష్మీ చెన్నకేశవస్వామి

సుంకులమ్మ అమ్మవారికి 101 బిందెలతో మహాభిషేకం



వెల్దుర్తి, జులై 4 (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆరో వార్డులో గల శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం మరియు శ్రీ శ్రీ సుంకులమ్మ అమ్మవారి దేవాలయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ భక్తులు శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇటీవలి కాలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని సంకల్పంతో స్వామివారికి, అమ్మవారికి ఒక్కొక్క దేవాలయంలో 101 బిందెల పవిత్ర జలాలతో మహాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలు సమర్పించి, ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తూ గ్రామానికి సకాలంలో వర్షాలు కురిసి సుభిక్షం నెలకొనాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ ప్రశాంత వాతావరణంలో జరిగింది.

### జులై 6వ తేదీన ( సోమవారం) ఉదయం 9-30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం

కర్నూలు , (సీమకిరణం న్యూస్):జులై 04:- ఈ నెల 6 వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటల నుండి కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు , మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు**

అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు **Meekosam.ap.gov.in** (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# జిల్లాలో జలధార-జలహారతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాం

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, (సీమకిరణం న్యూస్): జూలై 04:- జిల్లాలో జలధార-జలహారతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ముఖ్యమంత్రి కి వివరించారు. శనివారం రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలధార-జలహారతి కార్యక్రమం పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జిల్లాలో జలధార-జలహారతి కింద జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ **(NREGS)** కింద మొత్తం 3,714 పనులు మంజూరు కాగా, అందులో 3,707 పనులు ప్రారంభమయ్యాయని, ఇందులో 3,446 పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు.. దాదాపు 92.78% పనులు పూర్తయ్యాయన్నారు. జలవనరుల శాఖ ద్వారా 16 చెరువుల పరిధిలో ఉన్న 35.58 కి. మీ.పొడవున మూతపడిన 35 ఫీడర్ ఛానల్స్ ను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఈ పనుల ఫలితంగా కోసిగి మండలంలో భూగర్భ జల మట్టం 7.43 మీటర్లు పెరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి వినూత్న పద్ధతులను అవలంబించడం జరిగిందన్నారు. వాగులల్లో కంపార్ట్‌మెంట్లు చేయడం ద్వారా గుంతలను తవ్వడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరిగే విధంగా 'రిటెన్షన్ పిట్స్' **(Retention Pits)** పద్ధతిని అవలంబించడం జరిగిందని కలెక్టర్ ముఖ్యమంత్రి కి వివరించారు.

# అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి భావితరాలకు చిరస్మరణీయం





ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం : జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.

స్వేచ్ఛ, ఆత్మగౌరవం, దేశభక్తి, త్యాగం వంటి ఉన్నత విలువలకు అల్లూరి సీతారామరాజు ప్రతీక.

దేశాభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయడమే అల్లూరి సీతారామరాజుకు అందించే నిజమైన నివాళి.

కర్నూలు,(సీమ కిరణం న్యూస్):జులై 4 : స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా నేడు జిల్లా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని పేర్కొన్నారు. బ్రిటీష్ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా గిరిజనులను సంఘటితం చేసి, వారి హక్కుల పరిరక్షణ కోసం అసాధారణ ధైర్యసాహసాలతో పోరాడిన గొప్ప నాయకుడిగా అల్లూరి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. స్వేచ్ఛ, ఆత్మగౌరవం, దేశభక్తి, త్యాగం వంటి ఉన్నత విలువలకు అల్లూరి సీతారామరాజు ప్రతీక అని జాయింట్ కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగం, చూపిన అంకితభావం నేటికీ ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తోందని చెప్పారు. సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. నేటి యువత అల్లూరి సీతారామరాజు ఆశయాలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, నిజాయితీ, దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వారు కలలుగన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయడమే అల్లూరి సీతారామరాజుకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారి సురేష్, ట్రైబల్ వెల్ఫేర్ సలహామండలి డైరెక్టర్ వెంకటపతి, గిరిజన సంఘం నాయకులు కైలాస్ నాయక్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# బీఎల్ఏల సహకారం కీలకం





ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఏల భాగస్వామ్యం మరింత పెంచాలి

ఆదివారం కొనసాగనున 'స్పెషల్ క్యాంపెయిన్ డే'


కర్నూలు అసెంబ్లీ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు (సీమ కిరణం న్యూస్):జులై 4 : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ మరో పది రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక పాత్ర పోషించాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఈ నెల 14తో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగియనున్నందున చివరి వరకు వేచి ఉండకుండా పెండింగ్‌లో ఉన్న ఫారాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చివరి రోజుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ముందుగానే ప్రక్రియ పూర్తి చేయడం అవసరమన్నారు. బీఎల్వోలతో సమన్వయం చేసుకుంటూ బీఎల్ఏలు మరింత చురుకుగా పనిచేయాలని, మిగిలిన ఓటర్లను గుర్తించి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పూరింపు, తిరిగి ఫారాల స్వీకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని కోరారు. జులై 10వ తేదీలోగా సాధ్యమైనంత వరకు ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం నిర్వహించే 'స్పెషల్ క్యాంపెయిన్ డే'ను సద్వినియోగం చేసుకుని బీఎల్వోలతో పాటు బీఎల్ఏలు సైతం ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలో సహకరించాలని కోరారు. ఎన్యూమరేషన్ ఫారానికి స్టాంప్ సైజు ఫోటో చెల్లుబాటు కాదని, తప్పనిసరిగా పాస్‌పోర్ట్ సైజు ఫోటోను అతికించాలని సూచించారు. అలాగే ఎన్యూమరేషన్ ఫాంపై సంతకం చేసి, తల్లి లేదా తండ్రి లేదా పూర్వీకుల ఓటరు వివరాలను పూర్తిగా నమోదు చేసి సంబంధిత బీఎల్వోకు అందజేయాలని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్వోలు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## పేటీఎంలో భారీ లేఆఫ్స్, 6300 మంది ఉద్యోగులను ఇంటికి సాగనంపుతున్న 97 కమ్యూనికేషన్, ఆర్థిక మాంద్య భయాలే కారణం

పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపుల ద్వారా గణనీయమైన వ్యయ సామర్థ్యాలను సాధించాలనే కంపెనీ ప్రణాళికలపై సూచన చేశారు.నాల్గవ త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ. 550 కోట్లకు ప్రతిస్పందనగా ఈ వ్యూహాత్మక చర్య తీసుకోబడింది. తొలగింపుల యొక్క ప్రత్యేకతలు, ప్రభావితం చేయబడిన ఉద్యోగుల సంఖ్య, సమయంతో సహా, బహిర్గతం చేయనప్పటికీ, కంపెనీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు ఖర్చును ఆదా చేయడానికి, కోర్-బిజినెస్‌పై దృష్టి పెట్టడానికి దాని దృఢత్వాన్ని ప్రదర్శిస్తాయి.బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం , -మాతృ సంస్థ %ాఅవ%97 కమ్యూనికేషన్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15-20 మందిని తొలగిస్తుంది. తొలగింపులు మొత్తం శ్రామిక శక్తి నుండి 5,000 నుండి 6,300 మంది ఉద్యోగులను తగ్గించగలవని నివేదిక పేర్కొంది. 23 సమయంలో కంపెనీకి దాదాపు 32,798 మంది సగటు ఉద్యోగులు పేరోల్‌లో ఉన్నారని పేర్కొంది. వీరిలో 29,503 మంది చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల సగటు జీతాలు రూ.7,87,000గా నమోదైందని నివేదిక మరింత హైలైట్ చేసింది.ఎయిర్ ఇండియా కొత్త సీఎఫ్ఓగా సంజయ్ శర్మ, అధికారికంగా ప్రకటించిన టాటా సన్స్, వచ్చే నెలలో రిటైర్మెంట్ అవుతున్న వినోద్ హేజ్మాదీ24లో ఉద్యోగుల వ్యయం రూ. 10,60,000కు పెరిగిందని, వ్యయం ఏడాది ప్రాతిపదికన 34% పెరిగి రూ.3,124 కోట్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపులను అమలు చేయడం ద్వారా ఏటా రూ.400-500 కోట్లను ఆదా చేసేందుకు కంపెనీ ప్రణాళికను ప్రకటించారు. టెక్నాలజీ, మర్చంట్ సేల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగుల ఖర్చులు పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో %ఝువ్ఎ% భవిష్యత్తులో ఉద్యోగుల తొలగింపులను ప్రకటించి, నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను తెలియజేస్తుందని భావిస్తున్నారు.

# 23 వేల స్థాయికి నిఫ్టీ



ముంబై, మే 24: రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లకు బ్రేక్ పడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగ సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సెంటిమెంట్‌ను నీరుగార్చింది. చమురు ధరలు నిలకడగా ఉండటంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడంతో భారీ నష్టాలను నియంత్రించగలిగాయి.ఇంట్రాడేలో 200 పాయింట్లకు పైగా ర్యాలీ జరిపిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 7.65 పాయింట్లు కోల్పోయి 75,410.39 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తొలిసారిగా 23 వేల పాయింట్లను అధిగమించింది. ఒక దశలో 58.75 పాయింట్లు అందుకొని 23,026.40 రికార్డు స్థాయికి చేరుకున్న సూచీ చివరకు స్వల్పంగా 10.55 పాయింట్లు నష్టపోయి 22,957.10 వద్ద ముగిసింది.ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు లేదా 1.89 శాతం, ఎన్ఎస్ఈ నిఫ్టీ 455.10 పాయింట్లు లేదా 2 శాతం బలపడ్డాయి.దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల విలువ రూ.4,19,99,274.85 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు), ఎన్ఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ రూ.416 లక్షల కోట్లు(5.01 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది.టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి.మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లకు మద్దతు లభించింది.అదానీ పోర్ట్స్ ఇన్‌విప్రో అవుట్‌గౌతమ్ అదానీ గ్రూపునకు చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్(ఏపీసెజ్)..బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్‌లోకి అడుగుపెట్టబోతున్నది. వచ్చే నెల 24 నుంచి దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో స్థానాన్ని ఏపీసెజ్ భర్తీచేయనున్నది. అలాగే టాటా గ్రూపునకు చెందిన ట్రెంట్ లిమిటెడ్ సెన్సెక్స్ 50లోకి ప్రవేశించింది. ఈ ఇండెక్స్ నుంచి దివీస్ ల్యాబ్ వైదొలిగింది.

## సింగపూర్‌లో మళ్లీ కొవిడ్ వేవ్.. వారంలోనే 26వేల మందికి వైరస్!




సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ కోరలు చాచింది. వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు. ఈ నెల 5 నుంచి 11వ తేదీ మధ్య 25,900 కొత్త కేసులు నమోదైనట్టు వైద్యారోగ్యమంత్రి కుంగ్ తెలిపారు. ప్రజలు మళ్లీ మాస్కులు ధరించాలని, కేపీ.2 వేరియంట్ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు పడకల సామర్థ్యాన్ని మెరు

## సాఫ్ట్‌వేర్‌లో ఏఐ నిపుణులకు ఫుల్ డిమాండ్..



రోజురోజుకు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్నది. దీంతో సాఫ్ట్ వేర్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు కూడా ఈ టెక్నాలజీని నేర్చుకోవాల్సిన పరిస్థితి వస్తోంది.గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా వంటి గ్లోబల్ టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీలు సైతం కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యం గల ఇంజినీర్లను తీసుకోవడానికే ఆసక్తి చూపుతున్నాయి. ఈ టెక్నాలజీలో ప్రావీణ్యం గల వారికి అధిక వేతనాలు చెల్లిస్తున్నాయి. సాధారణ ఇంజినీర్ల కంటే ఏఐ నిపుణులకు 50 శాతం అధిక వేతనం చెల్లిస్తున్నాయని ఐటీ ఉద్యోగుల వేతనాలను ఎప్పటికప్పుడు విశ్లేషించే ప్లాట్ ఫామ్ 'లెవెల్స్.ఎఫ్‌వైఐ' తాజాగా విడుదల చేసిన నివేదికలో తేలింది.గత నెలాఖరు నాటికి అమెరికాలో ఏఐ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల వేతనం సరాసరి మూడు లక్షల డాలర్లు. అంటే మన కరెన్సీలో రూ.2,49,31,650 అన్న మాట. సాధారణ ఇంజినీర్లతో పోలిస్తే ఏఐ ఇంజినీర్లు లక్ష డాలర్ల అధిక వేతనం అందుకుంటున్నారని ఈ నివేదిక వెల్లడించింది. రెండేండ్ల క్రితం అంటే 2022లో ఏఐ నిపుణులు, సాధారణ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల మధ్య వేతనంలో వ్యత్యాసం 30 శాతం ఉంటే, ఇప్పుడది 50 శాతానికి చేరుకున్నది.గుపరుచుకోవాలన్నారు.వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కొవిడ్ కేసులు గరిష్ఠస్థాయిలో పెరుగుతాయని, జూన్ మధ్య వరకు కేసులు అత్యధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ చివరివారంలో 13,700 కేసులు నమోదైనట్టు వివరించారు.

## ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతున్న రష్యా



ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి.దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘాతంగా మారింది.ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటంలేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోంది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

# జీసీసీ బాస్‌లకు గిరాకీ

**రూ.6 కోట్ల జీతమైనా ఇస్తాం**

**ముందుకొస్తున్న బహుళజాతి సంస్థలు**

**దేశంలో ఏఐ, ఎంఎల్, ఇతరత్రా టెక్నాలజీల్లో ప్రావీణ్యానికి పెద్దపీట**



విదేశాల్లోని భారతీయ అనుభవజ్ఞులనూ రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అధిపతులకు గిరాకీ భలేగా నడుస్తున్నది. ప్రధాన బహుళజాతి సంస్థలు.. తమ జీసీసీ సెంటర్లలో బాస్‌లుగా పనిచేసేవారికి భారీ ఎత్తున జీతాలిచ్చేందుకు సై అంటున్నాయి మరి. ఏటా ఏకంగా రూ.3 కోట్ల నుంచి 6 కోట్లదాకైనా ఇచ్చేందుకు వెనుకాడటం లేదిప్పుడు. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం జీసీసీల్లో అత్యున్నత స్థాయిల్లో పనిచేసేందుకు అనుభవమున్నవారు కరువయ్యారు. ఇక భారత్‌లో జీసీసీ కార్యకలాపాలకున్న డిమాండ్ ఏ స్థాయిలో ఉన్నదో తెలిసిందే. దీంతో టాప్ ప్లేస్‌కు ఎంతైనా వెచ్చించేందుకు యాజమాన్యాలు సిద్ధపడుతున్నాయి.గత రెండేండ్లుగా..గత రెండేండ్ల నుంచి దేశంలో చాలావరకు జీసీసీలు వ్యూహాత్మకంగా విస్తరణ బాట పడుతున్నాయి. అయితే సరైన నాయకత్వ లోపం వీటికి ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఈ పరిణామం.. మొదటికే మోసం తెస్తుందేమోనన్న భయంతో టాలెంట్‌ను ఒడిసి పట్టుకునేందుకు జీతాలను క్రమేణా పెంచుతూపోతున్నాయి. చివరకు కొన్ని జీసీసీల్లో ఎండీలకు ఏటా రూ.8 కోట్లపైనే ఇస్తుండటం గమనార్హం. ఈ మేరకు ఉద్యోగుల అన్వేషణ సంస్థ ఫెనో చెప్తున్నది. కొన్ని సంస్థలైతే ఈ రంగంలో సీనియర్లకు పూర్తి స్వేచ్ఛనూ ఇస్తున్నాయన్నది. వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ నాయకత్వ లోపాలను అధిగమిస్తున్నాయని అంటున్నది. నాలుగేండ్ల క్రితం ప్రముఖ జీసీసీల్లో ఏటా రూ.4 కోట్ల వేతనం తీసుకున్న ఉద్యోగులు.. ఇప్పుడు రూ.8 కోట్ల వేతనం తీసుకుంటున్నారని, బ్యాంకింగ్, ఆర్థిక రంగాలతో ముడిపడి ఉన్న జీసీసీల్లో ఉద్యోగులు 20వేలకుపైగానే ఉన్నారని, వీటి యాజమాన్యాలు తమ జీసీసీ బాస్‌లకు రూ.8 కోట్లకుపైగా వార్షిక వేతనం ఇస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలూ పేర్కొంటున్నాయి.దేశంలోని భారీ జీసీసీల్లో 16-18 శాతం యాజమాన్యాలు తమ జీసీసీ అధిపతులకు ఏటా రూ.3 నుంచి 6 కోట్ల జీతాన్నైనా ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. రెండేండ్ల కిందటిదాకా ఇందులో 10 శాతం కన్నా తక్కువే వేతనాలుగా వచ్చేవి.గత 3-4 ఏండ్లలో కొన్ని ప్రధాన జీసీసీల్లో వేతన ప్యాకేజీలైతే రెట్టింపై రూ.8.5 కోట్లకు పెరిగాయి.కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఇతరత్రా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యం ఉన్నవారిని వరిస్తున్న అధిక వేతనాలు.ప్రతిభావంతులు, నైపు ణ్యం కలిగిన అనుభవజ్ఞుల కొరత దృష్ట్యా విదేశాల్లో ఉన్న భారతీయులకూ దేశంలో పెరుగుతున్న ఆఫర్లుదేశంలోని జీసీసీల్లో 16 లక్షల మంది ఉద్యోగులుంటే.. దాదాపు 75 కంపెనీల్లోనే 11 లక్షల మంది పనిచేస్తున్నారు.వచ్చే రెండేండ్లకుపైగా కాలంలో దేశంలోని దాదాపు 1,800 జీసీసీలు సుమారు 5వేల ఉన్నతస్థాయి ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అగ్రశ్రేణి సంస్థలు ఏఐలో నైపుణ్యం ఉన్నవారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి.ప్రతిభ కలిగిన ఉద్యోగుల వేతనాల పెంపుపైనే దృష్టి సారిస్తున్న ప్రధాన జీసీసీలు.అమెరికా, ఐరోపా దేశాల్లో పనిచేస్తున్న భారతీయ నిపుణులను అధిక వేతనం ఇచ్చిమరీ స్వదేశానికి తీసుకొస్తున్న జీసీసీ యాజమాన్యాలు.ఏఐ, ఎంఎల్ విభాగాల్లో మారుతున్న టెక్నాలజీ నైపుణ్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులు, అనుభవజ్ఞుల అవసరం ఉంటున్నది. వారిని ఎలాగైనా అందిపుచ్చుకోవడమే ఇప్పుడు దేశీయ జీసీసీల అత్యంత ప్రాధాన్యతాంశం. అందుకే పెద్ద మొత్తాల్లో జీతాలనిచ్చేందుకూ వెనుకాడటం లేదు. చివరకు విదేశాల్లో ఉన్న భారతీయ నిపుణులనూ ఇక్కడకు రప్పిస్తున్నాయి.మీనాక్షి థాకర్, ట్రాన్సెర్చ్ ఇండియా భాగస్వామిభారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లలో సీనియర్ ఉద్యోగుల జీతాలు పెరుగుతున్నాయి. జీసీసీల విస్తరణ దృష్ట్యా నైపుణ్యం కలిగినవారికి డిమాండ్ ఏర్పడింది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి అంశాల్లో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల అన్వేషణ ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నది.

## జీవిత కాలం పెన్షన్ కోసం ఎల్ఐసీ 'సరళ్ పెన్షన్'.. ఇవీ డిటైల్స్..!

భారతీయ జీవన బీమా నిగమ

LIFE INSURANCE CORPORATION OF INDIA

ఇప్పుడు రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులు.. కుటుంబ అవసరాలు ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రత్యేకించి రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుంది. ఒకేసారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వచ్చినా.. తర్వాత ప్రతి నెలా కుటుంబ ఖర్చులు ఎలా అన్న విషయమై మదన పడుతున్నారు. ఇటువంటి వారిని ఇన్వెస్ట్‌మెంట్ వైపు ప్రోత్సహించి నెలవారీగా ఆదాయం అందించే పలు పథకాలు పాపులర్ అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ.. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. కొత్త పెన్షన్ స్కీం 'సరళ్ పెన్షన్' తీసుకొచ్చింది. పాలసీదారుడు ఒకేసారి ఎక్కువ మొత్తం ప్రీమియం చెల్లింపుతో పెన్షన్ పొందొచ్చు. ఈ పాలసీలో రెండు ఆప్షన్లు ఉన్నాయి.ఎల్ఐసీ సరళ్ పెన్షన్ కింద పాలసీదారుడు జీవితాంతం పెన్షన్ పొందడం ఒక ఆప్షన్ అయితే, పాలసీదారు మరణించిన తర్వాత 100 శాతం రిటర్న్‌తో ఉమ్మడి జీవిత వార్షికాదాయం పొందే ఆప్షన్. తొలి ఆప్షన్ ప్రకారం పాలసీదారు జీవించి ఉన్నంత వరకూ యాన్యుటీ చెల్లింపులు వాయిదాల వారీగా చెల్లిస్తారు. వ్యక్తి మరణిస్తే యాన్యుటీ చెల్లింపులు నిలిచిపోయి.. నామినీకి 100 శాతం మొత్తం చెల్లిస్తుంది ఎల్ఐసీ. రెండో ఆప్షన్ ప్రకారం పాలసీదారు, ఆ వ్యక్తి జీవిత భాగస్వామి జీవించి ఉన్నంత కాలం యాన్యుటీ బ్యాలెన్స్ చెల్లిస్తారు. జాయింట్ లైఫ్ యాన్యుటీ మాత్రం జీవిత భాగస్వామితో మాత్రమే తీసుకోవాలి.ఇక ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పాలసీ కొనుగోలుకు40 ఏండ్లు కనీస వయస్సు, 80 ఏండ్లు గరిష్ట వయస్సుగా నిర్ణయించింది. ఈ బీమా పథకం కింద చెల్లించే యాన్యుటీని నెలవారీ, త్రైమాసికం, వార్షిక ప్రాతిపదికన చెల్లించేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. పాలసీ ప్రారంభ సమయంలోనే ఎల్ఐసీ తన పాలసీ డాక్యుమెంట్‌తోపాటు యాన్యుటీ రేట్ల హామీ ఇస్తుంది. తదనుగుణంగా పాలసీదారుకు జీవిత కాలం అంతా యాన్యుటీ వాయిదాలు చెల్లిస్తుంది. ఉదాహరణకు 60 ఏండ్ల వయస్సు గల వ్యక్తి రూ.10 లక్షల పెట్టుబడితో వార్షిక యాన్యుటీ ఆప్షన్ ఎంచుకుంటే ఏటా రూ.58,950 యాన్యుటీ వస్తుంది. ఈ స్కీం పూర్తి వివరాలను ఎల్ఐసీ అధికారిక వెబ్ సైట్ ద్వారా గానీ, స్థానిక ఎల్ఐసీ ఆఫీస్ ద్వారా గానీ పొందొచ్చు.

## జనరేటివ్ ఐటీ ఎఫెక్ట్ తో లేఆఫ్స్ ఇన్ఫీ సీఈఓ ఏమన్నారంటే




టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు.జనరేటివ్ ఏఐ వల్ల తమ సంస్థలో ఉద్యోగాలు తగ్గించబోమని ఓ ఆంగ్ల టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చి చెప్పారు. ఆర్థిక మాంద్యానికి తోడు జనరేటివ్ ఏఐ ప్రభావంతో టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీల్లో లేఆఫ్స్ భయంతో ఐటీ రంగ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.తమ వంటి పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలకు జనరేటివ్ ఏఐ వంటి టెక్నాలజీ కలిసి వస్తుందని సలీల్ పరేఖ్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులను తొలగిస్తున్నారా? అన్న ప్రశ్నపై ఆయన స్పందిస్తూ.. తాము అలా చేయడం లేదన్నారు. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో ఇతర కంపెనీలు ఆ పని చేస్త్తున్నయని, ఆ విధానం సరి కాదని తాము స్పష్టంగా చెప్పాం అని అన్నారు.

## ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి?



ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఈ బ్లూ ఇంక్‌ను ఎప్పుడు తీసుకొచ్చారు?

దేశంలో తొలిసారి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఎన్నికల సంఘం చాలా సమస్యలు ఎదుర్కొంది. వాటిలో ముఖ్యమైనది దొంగ ఓట్లు. ఒకసారి ఓటు వేసిన వాళ్లు మళ్లీ మళ్లీ వస్తుండటంతో వావటిని ఎలా అడ్డుకోవాలో తెలియక ఎన్నికల అధికారులు తలలు పట్టుకున్నారు. ఆ తర్వాత సుదీర్ఘ మేధో మథనం తర్వాత చేతి వేలిపై చెరిగిపోని సిరా గుర్తు వేయాలనే ఆలోచన వచ్చింది. అదే బ్లూ ఇంక్ పద్ధతి. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు తీసుకొచ్చిన ఈ బ్లూ ఇంక్ పద్ధతిని దశాబ్దాలుగా ఎలక్షన్ కమిషన్ అమలు చేస్తున్నది.1962 ఎన్నికల్లో తొలిసారిగా ఈ చెరగని సిరాను ఉపయోగించారు. సుకుమార్ సేన్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఉన్నప్పుడు దీన్ని తీసుకొచ్చారు. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ఈ సిరాను వాడుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.33 కోట్ల ఖర్చుతో 26 లక్షల వయల్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఉపయోగించింది. అయితే ఈసారి 26.55 లక్షల వయల్స్‌ను ఆర్డర్ చేసింది. దీనికోసం రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం ఆర్డర్ చేసిన వయల్స్ ఒక్కో దాంట్లో 10 మిల్లీ లీటర్ల సిరా ఉంటుంది. ఒక్క సీసాతో దాదాపు 700 మంది ఓటర్ల వేళ్లపై సిరా గుర్తు వేయవచ్చు.

### ఎవరు తయారు చేస్తారు?

ఓటు వేసిన వారి చూపుడు వేలిపై రాసే ఈ స్పెషల్ ఇంక్‌ను భారత ఎన్నికల సంఘం మాత్రమే తయారు చేయిస్తుంది. మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే సంస్థ ఒక్కటే ఈ ఇండెలబుల్ ఇంక్‌ను తయారు చేస్తుంది. దీని తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారు. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు కూడా ఈ ఫార్ములా తెలియదు. కేవలం సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు మాత్రమే ఈ ఇంక్ తయారీ విధానం తెలుసు. రిటైర్మెంట్ లేదా అనుకోని కారణాలు ఏర్పడినప్పుడు మాత్రమే.. నమ్మకస్తులైన తర్వాతి ఉద్యోగులకు ఈ ఫార్ములాను బదిలీ చేస్తారు.

### సిరా గుర్తు తొందరగా ఎందుకు చెరిగిపోదు!

ఈ సిరా తయారీకి సిల్వర్ నైట్రేట్ రసాయనాన్ని ఉపయోగిస్తారు. సిల్వర్ నైట్రేట్ ఈ సిరాను ప్రకృతిలో ఫొటోసెన్సిటివ్‌గా చేస్తుంది. దీని కారణంగా సూర్మరశ్మి తాకినప్పుడు ఈ సిరా ముదురు రంగులోకి మాత్రమే మారుతుంది. ఈ సిరా వేలిపై పూసినప్పుడు గోధుమ రంగులో ఉంటుంది. ఆ తర్వాత కొంత సమయానికి ముదురు ఊదా రంగులోకి.. ఆపై నల్లగా మారుతుంది. కాగా, ఈ సిరాలో వాడే సిల్వర్ నైట్రేట్.. మన శరీరంలోని ఉప్పుతో కలిసినప్పుడు అది సిల్వర్ క్లోరైడ్‌గా తయారవుతుంది. ఇది చర్మానికి అతుక్కుని ఉంటుంది. నీరు లేదా ఇతర రసాయనాల ద్వారా తొలగించలేకుండా తయారవుతుంది. చర్మ కణాలు పాతబడి.. మృతకణాలు ఒక్కొక్కటిగా రాలిపోయినప్పుడు మాత్రమే ఈ సిరా గుర్తు క్రమంగా అదృశ్యమవుతుంది.

### 25 దేశాలకు మన దగ్గరి నుంచే !

ఎన్నికల్లో ఉపయోగించే ఈ సిరాను కేవలం భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలు కూడా వాడుతున్నాయి. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేసియా, నేపాల్, దక్షిణాఫ్రికా సహా 25కి పైగా దేశాలు మన సిరాను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఎంపీవీఎల్ కంపెనీ ఎండీ ఇర్ఫాన్ వెల్లడించారు.

## ఈపీఎఫ్ సొమ్మును ఎలా పొందాలి.. ఉద్యోగం వీడినవారు ఏం చేయాలి



ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) అనేది ఓ ప్రభుత్వ పథకం. రిటైర్మెంట్ తర్వాత వేతన జీవులకు సామాజిక భద్రత కల్పించడం కోసం ఉద్దేశించినది. ఉద్యోగాలు మారుతున్నప్పుడు.. ప్రస్తుత సంస్థ నుంచి కొత్త సంస్థకు మన ఈపీఎఫ్‌ను బదిలీ కూడా చేసుకోవచ్చు. అయితే ఉద్యోగం వీడిన తర్వాత మీ ఈపీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే తప్పక రెండు నెలలు వేచి ఉండాల్సిందే. కాగా, నిబంధనల ప్రకారం ఈ సమయంలో నెల రోజులపాటు నిరుద్యోగులుగా ఉంటే వారి ఈపీఎఫ్ సొమ్ములో 75 శాతం, రెండు నెలలు ఉద్యోగం దొరక్కపోతే మిగతా ఆ 25 శాతం సొమ్మునూ ఉపసంహరించుకోవచ్చు. ఇక ఈపీఎఫ్ విత్‌డ్రాయల్స్.. మీ ఉద్యోగ కాలం, ఇతరత్రా ఆదాయ వనరుల ఆధారంగా వర్తించే పన్నులకు లోబడి ఉంటాయి.ఐదేండ్లు కాకముందే మీ పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును తీసుకోవాలనుకుంటే పన్నులు వర్తిస్తాయి. అలా కాకుండా ఫామ్ 31 ద్వారా మీ పాత సంస్థ నుంచి కొత్త సంస్థలోకి ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకుంటే కొంత కాలం తర్వాత సీనియారిటీ పెరిగి పన్నుల నుంచి తప్పించుకోవచ్చు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలతో మీ యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఏఎన్)ను జత చేసుకుంటే ఆన్‌లైన్ విత్‌డ్రాయల్స్ సులభతరంగా ఉంటాయి.ఆన్‌లైన్‌లో మీ ఈపీఎఫ్ ఉపసంహరణ ఇలా..తొలుత యూఏఎన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి మీ యూఏఎన్ మెంబర్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి.'ఆన్‌లైన్ సర్వీసెస్' ట్యాబ్‌పై క్లిక్ చేసి, మీకు అవసరమైన ఈపీఎఫ్ అడ్వాన్స్ విత్‌డ్రాయల్ ఫామ్‌ను పొందడానికి డ్రాప్-డౌన్ మెనూ నుంచి 'క్లెయిమ్ (ఫామ్-31, 19, 10సీ, 10డీ)' ఎంచుకోండిస్క్రీన్‌పై మీ సభ్యత్వ వివరాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మీ బ్యాంక్ ఖాతా నెంబర్‌లోని చివరి 4 నెంబర్లను ఎంటర్ చేసి, 'వెరిఫై'పై క్లిక్ చేయండి. ఆపై మరింత ముందుకెళ్లేందుకు 'యెస్'పై క్లిక్ చేయండి.'ఆన్‌లైన్ క్లెయిమ్ కోసం ప్రొసీడ్' ఆప్షన్‌పై క్లిక్ చేయండి.కొద్దిమేరకే నిధుల్ని తీసుకోవాలనుకుంటే 'పీఎఫ్ అడ్వాన్స్ (ఫామ్ 31)'ను ఎంచుకోండి.ఓ కొత్త ఫామ్ తెరుచుకుంటుంది. అందులో మీ అవసరాన్ని తెలియజేయాలి.సర్టిఫికేషన్‌పై టిక్ చేసి, మీ దరఖాస్తును సమర్పించాలి.ఈ సందర్భంగా మీరు నింపిన ఈపీఎఫ్ క్లెయిమ్ ఫామ్‌లో వివరాలకు అనుగుణమైన ధ్రువపత్రాలను జత చేయాల్సి రావచ్చు.ఒక్కసారి మీ విత్‌డ్రాయల్ విజ్ఞప్తి ఆమోదం పొందితే, మీ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదు మీరు సూచించిన బ్యాంక్ ఖాతాలో 15-30 రోజుల్లో జమవుతుంది.ఈ మేరకు మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com